క్లుప్తంగా

ఘనంగా సీపీఐ ఎంఎల్ ఆవిర్భావ దినోత్సవం



సిరికొండ: మండల కేంద్రంలో సీపీఐ ఎంఎల్ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎర్రజెండాను పార్టీ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి రమేష్ ఎగురవేసి, అమరవీరులకు నివాళులర్పించారు. నాయకులు రామకృష్ణ, దామోదర్, లింబాద్రి, కిషోర్,నారాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిన నేతలు



సిరికొండ: జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన సీఎం రేవంత్‌రెడ్డి సభకు మండలం నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు బాకారం రవి ఆధ్వర్యంలో పార్టీ నేతలు, ప్రజలు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు.

లెనిన్‌కు ఘన నివాళి



సిరికొండ: మండలంలోని తాళ్లరామడుగు గ్రామంలో సోమవారం సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో లెనిన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా లెనిన్ చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి భాస్కర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు గంగారెడ్డి, పీవోడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి సుభద్ర, పోతరెడ్డి, దుర్గన్న, ఊశన్న, మారుతి, సంతోష్, నారాయణ పాల్గొన్నారు.

కూలీ రూ.600 చెల్లించాలి



సిరికొండ: ఉపాధిహామీ పనుల్లో రోజుకు కూలీని రూ.600 చెల్లించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. మండలంలోని తాళ్లరామడుగు గ్రామంలో సోమవారం ఆయన ఉపాధి హామీ పనులను పరిశీలించి, కూలీలతో మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధిహామీ పథకానికి సరిపడా నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తోందని ఆయన ఆరోపించారు. కూలీలకు వారానికి ఒకసారి కూలీ చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు కిషోర్, రమేష్, దామోదర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్‌నాగారం: నగరంలో ఆదివారం రాత్రి జిల్లా చాత్తాద శ్రీవైష్ణవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా మాన్ తిరునగరి చిన్నయ్య స్వామి, ఉపాధ్యక్షుడిగా శబ్దశాస్త్రుల నారాయణ స్వామి, ప్రధాన కార్యదర్శిగా తిరునగరి రాధాకృష్ణ, కోశాధికారిగా నక్షత్రం శ్రీధర్, సహాయ కార్యదర్శిగా దాస్యం నవీన్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా గోవిందుల రవికుమార్, వరలక్ష్మీ, తిరునగరి నరసింహస్వామి, నరసింహం, కల్వకోట శ్రీనివాస్, ఆర్తి శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

కార్మిక దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

ఆర్మూర్‌టౌన్: మే డే వారోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను అంకాపూర్‌లో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఐఎఫ్‌టీయూ (శ్రామిక స్పందన)రాష్ట్ర అధ్యక్షుడు శుద్ధపల్లి సుధాకర్, నేతలు తూర్పాటి శ్రీనివాస్, బొట్ల రాజు పాల్గొన్నారు.

ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ

మాక్లూర్: కల్లెడిలో సోమవారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి ఉగాది క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. గాండ్ల తెలికుల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రళయ్‌తేజ్ ఆధ్వర్యంలో తెలికుల సంఘం ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిని ఆహ్వానించి, ఉగాది క్యాలెండర్ ఆవిష్కరింపజేశారు.



పాత కలెక్టరేట్ గ్రౌండ్‌లో జనజాతర సభకు వస్తున్న వారిని తనిఖీ చేసి పంపుతున్న పోలీసు



రేవంత్‌రెడ్డికి నాగలిని బహూకరిస్తున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

సీఎం సభ విజయవంతం





సభలో మాట్లాడుతున్న మధుయాష్కిగౌడ్.. ప్రజలకు అభివాదం చేస్తున్న రేవంత్, జీవన్‌రెడ్డి

నగరంలో సోమవారం నిర్వహించిన సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభ విజయవంతం అయింది. నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం సందర్భంగా సీఎం నగరానికి విచ్చేశారు. సీఎం సభకు నియోజకవర్గ పరిధిలోని పార్టీ శ్రేణులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. సభ సందర్భంగా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి, సభ ప్రాంగణం లోనికి పంపించారు.

–సాక్షి ఫొటోగ్రాఫర్, నిజామాబాద్







రేవంత్‌రెడ్డితో ముచ్చటిస్తున్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ.. మండవ వెంకటేశ్వరరావుతో మాట్లాడుతున్న సీఎం.. సభకు తరలివస్తున్న ప్రజలు

రైతుల ఉసురు పోసుకుంటున్న కాంగ్రెస్

- ఎంపీ ధర్మపురి అర్వింద్

నందిపేట్(ఆర్మూర్): మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటుందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ విమర్శించారు. సోమవారం కుద్వాన్‌పూర్‌లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ముందుగా గ్రామ పెద్దచెరువు కింద వడగళ్ల వానకు నేలకొరిగిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. రైతులకు పండించడం కంటే పంటలను అమ్ముకోవడం ఎంతో కష్టంగా ఉందన్నారు. వ్యవసాయ రంగం రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉంటుందని, అకాల వర్షాల పడుతున్నప్పుడు ముందస్తు చర్యలు తీసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వ పనికిమాలిన రాజకీయం చేస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు లేవని, క్వింటాలుకు 5 కిలోల



తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న అర్వింద్

కడ్తాతో పాటు హమాలి చార్జీలు వసూలు చేసూ రైతులను దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. కేంద్రం కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎఫ్‌సీఐకి అప్పగించి కమీషన్ ఇస్తుందన్నారు. కమీషన్ పైసలు దోచుకోవడానికి అప్పుడు బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాలు పోటీపడుతున్నాయన్నారు. తెలంగాణలో బీజేపీ ఒక్కసారి అధికారంలో వస్తే రైతుల కష్టాలు దూరం చేస్తామన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు భూతం సాయరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పాలెంరాజు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

ఖలీల్‌వాడి: రాష్ట్ర వ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా ప్రచారాలు నిర్వహిస్తూ, అడ్మిషన్లు చేపడుతున్న ప్రైవేటు కార్పొరేట్ జూనియర్ కళాశాలలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ టీఎస్ఎస్ఎఫ్ నాయకుడు సచిన్ పటేల్ డిమాండ్ చేశారు. నగరంలోని టీడీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల చేతిలో ఇంటర్ బోర్డు కీలుబొమ్మలా మారిందన్నారు. జిల్లాలో అధికారులు కళాశాలలను తనిఖీ చేయకుండా పరోక్షంగా ప్రైవేటు కార్పొరేట్ కళాశాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంటర్ బోర్డును ప్రక్షాళన చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. నాయకులు వెంకట్, లోకేష్, జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీఎస్ఎస్ఎఫ్ నాయకులు

కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు రైతు వ్యతిరేకులు

నిజామాబాద్‌రూరల్: నిజామాబాద్ పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు జీవన్‌రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్‌లు పూర్తిగా రైతు వ్యతిరేకులని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో సోమవారం ఆయన పసుపు రైతులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో ఉండి, పదవులు ఉన్న జీవన్‌రెడ్డి జగిత్యాల్‌లో ఉన్న మామిడిపంట నష్టపోయిన రైతులను మరిచిపోయాడన్నారు. ఎంపీ ధర్మపురి అర్వింద్ నామినేషన్‌కు పసుపు రైతులు డిపాజిట్ డబ్బులు అందజేయడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. దేశానికి నరేంద్రమోదీ అవసరం చాల ఉందని మూడోసారి ప్రధానమంత్రిగా ఆయనకు మద్దతుగా నిలిచి ఎంపీ అర్వింద్‌ను గెలిపించాలని పసుపు రైతులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నాయకులు కొట్టాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కులాచారి దినేష్

ఆధ్యాత్మికం

ఘనంగా ఆలయ ధ్వజారోహణం



నిజామాబాద్ సిటీ: నగరంలోని గోల్ హనుమాన్ ఆలయంపై సోమవారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ధ్వజారోహణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ గింజుపల్లి వేణు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నీలగిరి రాజు, భక్తులు బండారి నరేష్ గుప్తా, తాళ్ల మురళీ, బొల్లి శంకర్‌దాస్ గుప్తా, దశరథం, రాము, భూస శ్రీనివాస్, అర్చకులు జయరాజ్ జోషి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు

నిజామాబాద్‌రూరల్: మండలంలోని దుబ్బ ప్రాంతంలో గల పెద్దమ్మతల్లి ఆలయంలో సోమవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. 24న పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఉంటుందని కమిటీ పెద్దలు పేర్కొన్నారు. శరత్‌కుమార్, పంచారెడ్డి సుమన్, బట్టు అంజయ్య, భూపేందర్, శ్యాం, కార్యదర్శి రాజేశ్వర్, అర్చక సిబ్బంది పాల్గొన్నారు.



ముస్తాబైన ఆలయాలు



డిచ్‌పల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో గల ఆలయాలు హనుమాన్ జయంతి ఉత్సవాలకు ముస్తాబయ్యాయి. మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాల నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అలాగే పూజల అనంతరం భక్తులకు అన్న ప్రసాదన వితరణ చేయనున్నారు.

ఎరువులను పీవోఎస్ ద్వారానే విక్రయించాలి



బాల్కొండ: రైతులకు ఎరువులను పీవోఎస్ మిషన్ ద్వారానే విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ సూచించారు. సోమవారం బాల్కొండ మండలం జలాల్‌పూర్‌లో ఎరువుల దుకాణాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు. రికార్డులను అప్‌డేట్‌గా ఉంచాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే డీలర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇత్వార్‌పేట్‌లో నువ్వు పంటను పరిశీలించి రైతులు సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. బాల్కొండ మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏడీఏ మల్లయ్య, ఏఈవో నిహారిక, బాల్కొండ సహకార సంఘం సీఈవో మొహద్ పాషా పాల్గొన్నారు.

ఎంపీ అర్వింద్ గెలుపే లక్ష్యం

ఆర్మూర్‌టౌన్: మాదిగల భవిష్యత్తు బాగుపడాలంటే ఎస్సీ వర్గీకరణ జరగాలని, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కీలక దశకు వచ్చిందని, బీజేపీ పార్టీ వర్గీకరణ సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తోందని, మాదిగలందరూ బీజేపీకి మద్దతుగా నిలబడాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మైలారం బాలు మాదిగ అన్నారు. మామిడిపల్లిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీ అర్వింద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాదిగల ద్రోహి రేవంత్ రెడ్డి అని నినాదాలు చేశారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న మాదిగలను అణచివేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి వైఖరిని తీవ్రంగా ఖండించారు. నాయకులు శ్యామ్ మాదిగ, నాగం శ్రీనివాస్ , నాగం ప్రదీప్ ఉన్నారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ 61, 62 బూత్‌లలో బీజేపీ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు యమాద్రి భాస్కర్, కర్ణం కష్ణ, యెలిగేటి విఠ్ఠల్, వంగ వివేకానంద, వేముల లింగోజీ, మామిడి సుదర్శన్, నాయిని భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టులో బాజిరెడ్డి ముడుపు



ముడుపు కడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గోవర్ధన్

కొండగట్టు(చొప్పదండి): జగిత్యాల జిల్లా కొండగట్టులోని ఆంజనేయ స్వామి వారిని సోమవారం నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ దర్శించుకున్నారు. రానున్న ఎన్నికల్లో స్వామివారి దయతో గెలవాలని ముడుపు కట్టారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, మాజీ మంత్రి రాజేశంగౌడ్ తదితరులు ఉన్నారు.

నెగ్గిన అవిశ్వాస తీర్మానం





అవిశ్వాసానికి మద్దతు తెలుపుతున్న డైరెక్టర్లు.. ఇన్‌చార్జి చైర్మన్‌కు ధ్రువీకరణ పత్రాన్ని ఇస్తున్న డీసీవో

- పదవి కోల్పోయిన హొన్నాజీపేట్ సొసైటీ చైర్మన్ రాజేందర్‌రెడ్డి

ధర్పల్లి: మండలంలోని హొన్నాజీపేట్ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ రాజేందర్‌రెడ్డిపై సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. సొసైటీ కార్యాలయంలో సోమవారం జిల్లా సహకార అధికారి శ్రీనివాసరావు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అవిశ్వాసంపై ఓటింగ్ నిర్వహించారు. సొసైటీలో మొత్తం 13 మంది డైరెక్టర్లు ఉండగా, అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా 12 మంది చేతులెత్తారు. దీంతో చైర్మన్ రాజేందర్‌రెడ్డి పదవిని కోల్పోయినట్లు డీసీవో శ్రీనివాసరావు ప్రకటించారు. గత సంవత్సరం డిసెంబర్ 27న ఎనిమిది మంది డైరెక్టర్లు సొసైటీ చైర్మన్ రాజేందర్‌రెడ్డిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి అప్పటి డీసీవో సింహాచలంకు ప్రతిని అందజేశారు. ఈ సంవత్సరం జనవరిలో అవిశ్వాసంపై సమావేశం నిర్వహిస్తున్నట్లు అధికారులు ప్రకటించడంతో రాజేందర్‌రెడ్డి కోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకున్నారు. మార్చి 27న కోర్టు స్టే ఎత్తివేసి ఏప్రిల్ 22లోపు ఓటింగ్ నిర్వహించాలని ఉత్తర్వులు ఇవ్వడంతో అధికారులు సమావేశాన్ని నిర్వహించారు. సొసైటీ ఆవరణలో ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా ఎస్సై విక్రమ్ తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

ఇన్‌చార్జి చైర్మన్‌గా మామిడి రాములు

నూతన చైర్మన్‌ను ఎన్నుకునేంతవరకు ప్రస్తుతం ఉన్న సొసైటీ వైస్ చైర్మన్ మామిడి రాములు ఇన్‌చార్జి సొసైటీ చైర్మన్‌గా కొనసాగుతారని డీసీవో శ్రీనివాసరావు ప్రకటించారు. ఈమేరకు ఆయనకు నియామక పత్రాన్ని అందజేయడంతో బాధ్యతలను స్వీకరించారు. సీఈవో గంగా నర్సయ్య, సిబ్బంది ఉన్నారు.

బడుల్లో అభివృద్ధి పనులు వేగంగా పూర్తిచేయాలి



మాట్లాడుతున్న డీపీవో తరుణ్‌కుమార్



సమావేశంలో పాల్గొన్న అధికారులు

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): వేసవి సెలవులు పూర్తయి, పాఠశాలలు పునఃప్రారంభమయ్యేలోపు అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) సీహెచ్ తరుణ్‌కుమార్ సూచించారు. డిచ్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం అన్ని గ్రామాల ప్రత్యేకాధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డీపీవో మాట్లాడుతూ.. మండలంలో 64 ప్రభుత్వ పాఠశాలలకు గానూ 44 పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలలుగా ఎంపిక చేశారని తెలిపారు. ఆయా పాఠశాలల్లో తాగునీరు, తరగతి గదులు మరమ్మతులు, టాయిలెట్స్ మరమ్మతులు, విద్యుత్ సౌకర్యం తదితర పనులు చేపట్టేందుకు రూ.2.51 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. అలాగే గ్రామాల్లో తాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సిబ్బందిని ఆదేశించారు. జిల్లా కార్మికశాఖ అధికారి యోహాన్, ఎంపీడీవో రవీందర్, ఎంఈవో రాజగంగారాం, పీఆర్ ఏఈ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సమాచారం

నేడు మెంట్రాజ్‌పల్లిలో రైతులకు అవగాహన సదస్సు

డిచ్‌పల్లి: మండలంలోని మెంట్రాజ్‌పల్లి గ్రామ రైతు వేదికలో మంగళవారం అన్నదాతలకు పంటసాగులో మెళకువలపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఏవో రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. 'వరి పంటలో నేరుగా వెదజల్లే పద్ధతి, మామిడి సాగులో నాణ్యతను పెంపొందించుటకు పాటించాల్సిన సూచనలు' అనే అంశాలపై శాస్త్రవేత్తలు అన్నదాతలకు అవగాహన కల్పిస్తారన్నారు. ఉదయం 9.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నుంచి శాస్త్రవేత్తలు దృశ్య, శ్రవణ మాధ్యమం ద్వారా అవగాహన కల్పిస్తారని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	76,200	వెండి (కిలో)	87,500
22 క్యారెట్స్	70,300	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)


	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	40	60
బెండకాయ	35	60	పచ్చిమిర్చి	50	70
బీరకాయ	45	70	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	30	50
బీర్నిసుకాయ	30	60	గోబిగడ్డ	25	50
కాకరకాయ	50	70	గోబిపువ్వు	35	60
వంకాయ	25	50	బీట్‌రూట్	20	40
పాలకూర	35	60	కరివేపాకు	40	60
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	45	60
పుదీనా	35	50	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మార్కెట్ మహాలక్ష్మీ(తెలుగు)-10.50 టిల్లు స్క్వేర్(తెలుగు)-1.45, 7.30 మంజుమ్మల్ బాయ్స్(తెలుగు)-4.35,10.30
స్క్రీన్-2	పారిజాత పర్వం(తెలుగు)-1.30 ది ఫ్యామిలీ స్టార్(తెలుగు)-4.30,10.30 లవ్ యు శంకర్(హిందీ)-7.40
స్క్రీన్-3	హ్యాపీడేస్(తెలుగు)-10.30 ,4.30, 10.30– టెనెంట్(తెలుగు) -1.40 మంజుమ్మల్ బాయ్స్(తెలుగు)-7.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ది ఫ్యామిలీ స్టార్(తెలుగు)-1.10,7.25 టిల్లు స్క్వేర్(తెలుగు)-4.30 ,10.25
స్క్రీన్-2	గాడ్జిల్లా ఎక్స్ కాంగ్(3డీ-తెలుగు)-1.40 (మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు)-4.20, 10.35
	బడే మియా చోటే మియా(3డీహిందీ)-7.15
స్క్రీన్-3	తెప్ప సముద్రం(తెలుగు)-1.40 పారిజాత పర్వం(తెలుగు)-4.35 గీతాంజలి మళ్ళీ వచ్చింది(తెలుగు)-7.30 మార్కెట్ మహాలక్ష్మీ(తెలుగు)-10.35
స్క్రీన్ -4	హ్యాపీడేస్(తెలుగు)-1.30 లవ్ యు శంకర్(హిందీ)-4.50 టెనెంట్(తెలుగు)-7.30 మైదాన్(హిందీ)- 9.50
దేవి	టిల్లు స్క్వేర్ (తెలుగు)
నటరాజ్	హ్యాపీడేస్(తెలుగు)
లలితామహల్	ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు)
విజయ్	గీతాంజలి మళ్ళీ వచ్చింది(తెలుగు)